బ్యాంకింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు

- సైబర్ క్రైమ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి
- ఎంజీయూ జాతీయ సెమినార్‌లో వివిధ యూనివర్సిటీల ప్రొఫెసర్లు

జాతీయ సెమినార్ సావనీర్‌ను ఆవిష్కరణ చేస్తున్న సెమినార్ కన్వీనర్ ప్రొఫెసర్ ఆకుల రవి, ప్రొఫెసర్లు, టీసీఏ ప్రతినిధులు

రామగిరి, జూన్ 24 : బ్యాంకింగ్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని, వాటిని వినియోగదారులు సక్రమంగా వినియోగించుకునేలా చైతన్యం చేయాలని బ్యాంకర్లు, కామర్స్ విద్యార్థులకు వివిధ యూనివర్సిటీల ప్రొఫెసర్లు సూచించారు. నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైస్యూస్ హైదరాబాద్ సహకారంతో 'ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ (ఈటీబీఎఫ్–2కే24) అం శంపై సోమవారం జాతీయ సెమినార్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన వెస్ట్ బెంగాల్‌లోని ఎస్‌కేబీ యూనివర్సిటీ ప్రొఫెసర్ ప్రదీప్త బన్నీ, కేరళ సెంట్రల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ పాండ్యానాయక్, రాజస్థాన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆర్‌కే టైలర్, ఎంజీయూ మాజీ వీసీ గంగాధర్, తెలంగాణ కామర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఓయూ ప్రొఫెసర్ డి.చెన్నప్పతో పాటు పలు యూనివర్సిటీల ప్రొఫెసర్లు.. టీసీఏ వ్యవస్థాపకుడు, కేరళ సెంట్రల్ యూనివర్సిటీ దివంగత వీసీ హెచ్.వెంకటేశ్వర్లు, సరస్వతీమాత చిత్రపటాలకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి సెమినార్‌ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొత్త టెక్నాలజీతో సైబర్ మోసాలు సైతం జరుగుతున్నాయని, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ పి.పురుషోత్తంరావు, విశ్రాంత ప్రొఫెసర్ ప్రశాంతఆత్మ బ్యాంకింగ్, ఫైనాన్స్ విధానంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సాయంత్రం జరిగిన తెలంగాణ కామ ర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు హెచ్.వెంకటేశ్వర్లు మెమోరియల్ లెక్చరర్‌కు విశ్వనాథ్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ హైదరాబాద్ సీఎండీ కె.శివకుమార్ హాజరై మాట్లాడారు. హెచ్. వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం ఎంజీయూ కామర్స్ టాపర్లకు ఏటా బంగారు పథకాలు అందించేందుకు రూ 2.5లక్షలు, హెచ్.వెంకటేశ్వర్లు స్మారక ఉపన్యాసాలు నిర్వహించేందుకు రూ.2లక్షలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఐపీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ శ్రీనివాస మూర్తి, ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ మహమ్మద్ అలీముద్దీన్ బ్యాంకింగ్ వ్యవస్థపై అవగాహన కల్పించారు. అంతకుముందు వివిధ యూనివర్సిటీల పరిశోధన విద్యార్థులు, ప్రొఫెసర్లు పంపిన వ్యాసాలతో రూపొందించిన సావనీర్‌ను ఆవిష్కరించారు. ఉత్తమ వ్యాసాలు అందజేసిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేశారు. సెమినార్ కన్వీనర్ ప్రొఫెసర్ ఆకుల రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ కామర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జై.రవికుమార్, ఎంజీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అల్వాల రవి, ఓఎస్‌డీ అంజిరెడ్డి, అధ్యాపకులు నీలకంఠం శేఖర్, జి.రాంబాబు, రవిచంద్ర, పాలమూరు యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ అనూరాధరెడ్డి, ఎంజీయూ వివిధ విభాగాల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల కోసం పని చేయండి.. సమస్యలకు భయపడొద్దు

- ప్రతి గ్రామ పంచాయతీ ఓ మినీ కలెక్టరేట్ కావాలి
- కలెక్టర్ నారాయణరెడ్డి
- అన్ని మండలకేంద్రాల్లో ప్రజావాణి ప్రారంభం

మిర్యాలగూడ ఎంపీడీఓ కార్యాలయంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నాంపల్లి /మాల్, జూన్ 24 : అధికారులు ప్రజల సమస్యల పరిష్కారం కోసం పని చేయాలని వారి సమస్యలను చూసి భయపడొద్దని కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. నాంపల్లి, చింతపల్లి ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కారించాలన్న ఉద్దేశంతోనే మండల స్థాయిలో ప్రజావాణి చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగులు ప్రజల సమస్యల పై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నాంపల్లిలో చండూర్ ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, ఎంపీడీఓ మేరీ స్వర్ణ కుమారి, తాసీల్దార్ దేవ్‌సింగ్ ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతారవీందర్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు చింతపల్లిలో దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు, ఎంపీడీఓ సుజాత, ఎంపీపీ కొండూరి భవానీపవన్‌కుమార్, తాసీల్దార్ విజయ్‌కుమార్,పీడబ్ల్యూడీ సక్కుబాయి పాల్గొన్నారు.

● మర్రిగూడ :మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 4 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ జీసీ మునయ్య తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఏడీఏ ఎల్లయ్య, తాసీల్దార్ బి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

● మునుగోడు : మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 22 దరఖాస్తులు స్వీకరించినట్లు మండల ప్రత్యేకాధికారి, జడ్పీసీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలోఎంపీడీఓ కె.పూజ, తాసీల్దార్ నరేందర్, అధికారులు పాల్గొన్నారు.

పారదర్శకంగానిర్వహించాలి : అదనపు కలెక్టర్ పూర్ణ చందర్

కట్టంగూర్/ నార్కట్‌పల్లి/ చిట్యాల : ప్రజావాణిని అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పూర్ణచందర్ సూచించారు. కట్టంగూర్, నార్కట్‌పల్లి, చిట్యాల ప్రజావాణిల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా అధికారులు అందరూ హాజరు అయింది లేనిది తెలుసుకోవడానికి శాఖల వారీగా హాజరు తీసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ దరఖాస్తులపై అలసత్వం వహించవద్దని ప్రతి దరఖాస్తుకు రశీదు ఇవ్వాలని తెలిపారు. చిట్యాలలో మొత్తం 61 దరఖాస్తులు రాగా ఆన్‌లైన్‌లో నమోదు చేశామని ఎంపీడీఓ ఎస్‌పీ జయలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ వీరేందర్, ఎంపీఓ సత్యనారాయణ అధికారులు పాల్గొన్నారు. నార్కట్‌పల్లిలో 36 దరఖాస్తులు వచ్చాయని 15 రోజుల్లో పరిష్కరించనున్నట్లు మండల ప్రత్యేక అధికారి రమేశ్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమేశ్, తాసీల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కట్టంగూర్‌లో మొత్తం 9 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ రవి, ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య, మండల ప్రత్యేకాధికారి విజయేందర్‌రెడ్డి, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, తాసీల్దార్ గుగులోతు ప్రసాద్ పాల్గొన్నారు.

● కేతేపల్లి : వివిధ గ్రామాల నుంచి 27 మంది దరఖాస్తులు స్వీకరించారు. ఆర్డీఓ రవి, మండల ప్రత్యేకాధికారి కోటేశ్వరరా వు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీపీ పెరుమా ళ్ల శేఖర్, తాసీల్దార్ మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

మిర్యాలగూడలో 429 దరఖాస్తులు

మిర్యాలగూడ : మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 429 ఫిర్యాదులను ప్రజలు అధికారులకు అందజేశారు. మిర్యాలగూడ, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల పరిధిలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను గ్రామాల స్థాయిలోనే పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. మిర్యాలగూడ మండల పరిధిలో 56, పట్టణ పరిధిలో 22, దామరచర్లలో 51, అడవిదేవులపల్లిలో 232, వేములపల్లిలో 23, మాడ్గులపల్లి 45 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డీఈఓ భిక్షపతి, ఎంపీడీఓలు శేషగిరిశర్మ, తిరుమలస్వామి, శ్రీనివాసమూర్తి, శారదాదేవి, కరుణాకర్‌రావు, ఎంపీపీలు నూకల సరళాహన్మంతరెడ్డి, పోకల శ్రీవిద్య, పుట్టల సునీత, బాలాజీ నాయక్, తాసీల్దార్లు జవహర్‌లాల్, హరిబాబు అధికారులు ఉన్నారు.

దేవరకొండలో..

చందంపేట(దేవరకొండ): దేవరకొండ మున్సిపాలిటలో నిర్వహించిన ప్రజావాణి 14 దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి తెలిపారు. చందంపేట మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ గ్రామాల నుంచి 289 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ లక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తాసీల్దార్ గోవర్ధన్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

● దేవరకొండరూరల్ : మండలకేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 72దరఖాస్తులు అందినట్లు ఎంపీడీఓ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. మండలపరిషత్–51, రెవెన్యూ–18, విద్యుత్–01, వ్యవసాయశాఖ–01,విద్యాశాఖ–01 మొత్తం 72దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీరాములు, తాసీల్దార్ సంతోష్‌కిరణ్ పాల్గొన్నారు.

● కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు పాల్గొని ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం 51 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. మండల ప్రత్యేకాధికారి ఎస్.ద్వారక, ఎంపీడీఓ రాంరెడ్డి, తాసీల్దార్ అనురాధ అధికారులు పాల్గొన్నారు.

● నేరేడుగొమ్ము : మండల ప్రజావాణిలో 150 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ సరోజ తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బాలునాయక్, ఎంపీపీ వాంకుణావత్ బిక్కునాయక్ తాసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

గుడిపల్లిలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని వినతి

పెద్దఅడిశర్లపల్లి : కొత్తగా ఏర్పాటు చేసిన గుడిపల్లి మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరుతూ గుడిపల్లి వాసులు సోమవారం ఎంపీడీఓకు వినతి పత్రం అందజేశారు. గుడిపల్లిని మండలంగా ప్రకటించిన తర్వాత కేవలం తాసీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేశారే తప్ప మిగిలిన ఎంపీడీఓ, పోలీస్‌స్టేషన్, వ్యవసాయం, ఐకేపీ లాంటి కార్యాలయాలు ఏర్పాటు చేయక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామస్తులు అర్వపల్లి నర్సింహ, సూరబోయిన శ్రీనివాస్, సైదులు పాల్గొన్నారు.

నాగార్జున్‌సాగర్‌లో..

హాలియా: నాగార్జున సాగర్ నియోజకవర్గంలో ప్రజావాణికి ప్రజల నుంచి స్పందన నామమాత్రంగానే కనిపించింది. అనుముల మండలంలో మొత్తం 27, త్రిపురారం మండలంలో 35, నిడమనూరు మండలంలో 55 పెద్దవూర మండలంలో 20, తిరుమలగిరి సాగర్ మండలంలో 8 , గుర్రంపోడు మండలంలో 42 దరఖాస్తులు వచ్చాయి. అనుముల మండలంలో 23 దరఖాస్తులను మండల స్థాయిలో పరిష్కరించారు. మరో మూడు రెవెన్యూ దరఖాస్తులను మండల తాసీల్దార్‌కు బదిలీ చేశారు. త్రిపురారం మండలంలో 16 రెవెన్యూ 19 పంచాయతీరాజ్ దరఖాస్తులు వచ్చాయి. నిడమనూరు మండలంలో 55 దరఖాస్తులు రాగా అందులో ఎక్కువ భాగం జీరో విద్యుత్ అమలు కావడం లేదని, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పడడం లేదని సమస్యలు పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో మిర్యాలగూడెం ఆర్డీఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థానికంగా పరిష్కారం కాని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం జరుగుతుందన్నారు. తిరుమలగిరి(సాగర్)లో నిర్వహించిన కార్యక్రమానికి కొందరు ఉన్నతాధికారులు గైర్హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమేశ్ డీటీ నాగమణి, ఎంపీపీ భగవాన్‌నాయక్, పాల్గొన్నారు.

నల్లగొండలో ..

నల్లగొండ రూరల్ : మండల వ్యాప్తంగా 30 మంది తమ సమస్యలపై దరఖాస్తులు చేసుకున్నట్లు ఎంపీడీఓ ఎస్.వెంకట్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి,అడిషనల్ పీడీ నవీన్, తాసీల్దార్ శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

● తిప్పర్తి : మండల ప్రజావాణిలో మొత్తం 127 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ ,మండల ప్రత్యేక అధికారి భూమన్న, తాసీల్దార్ స్వప్న పాల్గొన్నారు.

● నల్లగొండ సిటీ: కనగల్ మండలంలో వివిధ గ్రామాల నుంచి 25 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ రామయ్య తెలిపారు. తాసీల్దార్‌పద్మ పాల్గొన్నారు.

నకిరేకల్ : ఎంపీడీఓ కార్యాలయంలో అర్జీదారు నుంచి దరఖాస్తు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

పారదర్శకమైన పాలన అందిద్దాం

- ప్రజావాణిలో ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, జూన్ 24 : ప్రజలు ఐదేండ్లు ప్రజాప్రతినిధిగా అవకాశం కల్పించారని, పారదర్శకమైన పాలన వారికి అందిద్దామని ఎమ్మెల్యే వేముల వీరేశం అధికారులకు సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండలస్థాయి ప్రజావాణిలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను వీలైనంత తొందరగా పరిష్కరించి అర్జీదారులకు న్యాయం చేయాలన్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ పూర్ణచంద్ర ప్రజావాణి కార్యక్రమాన్ని పరిశీలించారు. అర్జీదారులకు ఇబ్బందులు కలిగించొద్దని, దరఖాస్తును స్వీకరించిన వెంటనే ఆన్‌లైన్ రశీదు ఇచ్చి పంపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బచ్చుపల్లి గంగాధర్‌రావు, ప్రత్యేక అధికారి కోటేశ్వర్‌రావు, ఎంపీడీఓ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ డి. బాలయ్య, తాసీల్దార్ ఎస్‌కే జమీరొద్దీన్, ఎంఈఓ మేక నాగయ్య పాల్గొన్నారు.

దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ/ వేములపల్లి : ప్రజావాణి దరఖాస్తులను అధికారులు పరిశీలించి సత్వరమే వాటి పరిష్కరించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ, వేములపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన నాయకులు



కేసీఆర్‌ను కలిసిన తెలంగాణ ఉద్యమ నాయకుడు యంజాల యాదగిరి

మర్రిగూడ,జూన్ 24 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మండలంలోని తమ్మడపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు యంజాల యాదగిరి సహా పలువురు బీఆర్ఎస్ యూత్ నాయకులు సోమవారం ఎర్రవెల్లిలోని ఫామ్‌హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలని సూచించిట్లుగా నాయకులు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే బీఎల్ఆర్

అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

వేములపల్లి, జూన్ 24: ప్రభుత్వం గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడి కేంద్రం–2 భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత, జడ్పీటీసీ ఇరుగు మంగమ్మ, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, ఎంపీటీసీలు చైతన్య, పల్లా వీరయ్య, మాతంగి చంటి, పీఏసీఎస్ చైర్మన్ జడ రాములుయాదవ్, నాయకులు మాలి కాంతారెడ్డి, తమ్మడబోయిన అర్జున్, రావు ఎల్లారెడ్డి, పుట్టల శ్రీను, గంజి శ్రీనివాస్, పుట్టల వెంకటయ్య, దైద గిరి, హాజీ, అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారులు పాల్గొన్నారు.



చిట్యాల: ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తుదారులనుద్దేశించి మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పూర్ణచందర్



మునుగోడులో దరఖాస్తులు స్వీకరిస్తున్న జడ్పీసీఈఓ ప్రేమకరణ్‌రెడ్డి

16 నెలలుగా ఓపెన్ చేయని పింఛన్ వెబ్‌సైట్

- ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావు ఆగ్రహం
- రోల్ బ్యాక్ పింఛన్లు మంజూరు చేయాలని ఆదేశం

త్రిపురారం, జూన్ 24 : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో 16 నెలలుగా పింఛన్ వెబ్ సైట్ ఓపెన్ చేయడం లేదని పలుమార్లు సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో పలువురు పింఛన్ అర్హతదారులు జడ్పీ డిప్యూటీ సీఈఓ, మండల ప్రత్యేకాధికారి బి.శ్రీనివాస్‌రావు ఫిర్యాదు చేశారు. దాంతో ఆయన స్పందించి 16 నెలలుగా పింఛన్ సైట్ ఓపెన్ చేయకపోవడం ఏమిటని, కనీసం రోల్ బ్యాక్ పింఛన్లు కూడా మంజూరు చేయలేని స్థితిలో ఉద్యోగాలు చేస్తున్నారా అంటూ ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పని రాకపోతే ఇంటి దగ్గర ఉండాలని, మళ్లీ ప్రజావాణిలోపు సమస్యను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ విజయకుమారి, తాసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపీపీ అనుముల పాండమ్మా శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కమిషనర్ భాస్కర్‌రెడ్డి

కేతేపల్లిలో ప్రజావాణిలో మాట్లాడుతున్న నల్లగొండఆర్డీఓ రవి

కొండమల్లేపల్లి : మాట్లాడుతున్న దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు

డ్యామ్ఎస్‌పీఎఫ్ ఎస్ఐ విజయకుమార్‌కు అదనపు బాధ్యతలు

విజయకుమార్

నందికొండ, జూన్ 24 :నాగార్జునసాగర్ డ్యామ్ ఎస్‌పీఎఫ్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న విజయకుమార్ డ్యామ్ ఆర్ఐగా అదనపు బాధ్యతలను సోమవారం స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన విజయకుమార్‌కు డ్యామ్ సిబ్బంది అభినందనలు తెలిపారు. గతంలో నాగార్జునసాగర్ డ్యామ్ ఎస్‌పీఎఫ్ ఆర్‌గా విధులు నిర్వహించిన భాస్కర్‌రెడ్డి హైదరాబాద్‌లోని అసెంబ్లీకి బదిలీయ్యారు.

మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ఆర్థిక సాయం

మునుగోడు,జూన్ 24 : మునుగోడు మండల కొరటికల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త దండు వెంకులు అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పంపించిన రూ.10 వేలు ఆ గ్రామ బీఆర్ఎస్ నాయకులు వెంకులు కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎంపీటీసీ మిర్యాల లక్ష్మమ్మా బీరప్ప, వల్లూరి పద్మాలింగయ్య, అయితగోని శేఖర్, ఎల్లంకి యాదగిరి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిళ్ల వెంకట్‌రెడ్డి, ఐతగోని శంకర్, సిర్గమళ్ల నర్సింహ, సిరగమళ్ల అంజయ్య, అయితగోని మల్లేశ్, దండు మహేశ్, ఐతరాజు శ్రీశైలం పాల్గొన్నారు.

200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

కొండమల్లేపల్లి, జూన్ 24 : గ్రామాల్లో సారా తయారు చేస్తే చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు హెచ్చరించారు. మండలంలోని అంగోతుతండా, మేఘ్యతండా, జోగ్యతండా, జేత్యతండాల్లో సోమవారం దాడులు నిర్వహించి 200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. ఎక్సైజ్ ఎస్ఐ మల్లేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం పాల్గొన్న గీత విజ్ఞాన మందిర్ పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రామగిరి, జూన్ 24 : నల్లగొండలోని గీత విజ్ఞాన మందిర్ 1987 బ్యాచ్ పదోతరగతి విద్యార్థుల ఇబ్రహీంపట్నం సమీపంలోని ఆగపల్లి వద్ద సిరి నేచర్స్ వ్యాలీ రిసార్ట్స్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. 37 ఏండ్ల తర్వాత కలువడంతో వారు అనుభా వాలను పంచుకున్నారు. అంతా తమ మధుర జ్ఞాపకాలను, అనుభూతులను గుర్తు చేసుకున్నారు.

ఆర్టీఏ కార్యాలయంలోకి ఏజెంట్లను నిషేధించాలని వినతి

నల్లగొండ సిటీ, జూన్ 24 : జిల్లా రవాణాశాఖ కార్యాలయంలోకి ఏజెంట్లు లోనికి రాకుండా నిషేధించాలని కోరుతూ ఫోరం ఫర్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది పొడిచేటి ప్రభాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం రవాణాశాఖ అధికారి లావణ్యకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఇటీవల ఏసీబీ అధికారులు కా ర్యాలయంలో తనిఖీలు నిర్వహించి ఏజెంట్ల ద్వారా కార్యాలయంలో అవినీతి జరుగుతుందని గుర్తించి వారిని కార్యాలయంలోకి రాకుండా నివారించాలని సూచించారని తెలిపారు. కార క్రమంలో ఫోరం ఫర్ హ్యూమన్ రైట్స్ సోషల్ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, జాయింట్ సెక్రటరీ విజయ్‌కుమార్, రాంబాబు తదితరులు ఉన్నారు.

చెరువు ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని ..

మిర్యాలగూడ, జూన్ 24: అక్రమంగా చెరువు భూములను కబ్జాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ మండలం తడకమళ్ల, వేములపల్లి మండలం కామేపల్లి గ్రామానికి చెందిన మత్స్యకార సంఘం సభ్యులు సోమవారం మిర్యాలగూడ ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి హాజరైన జేసీ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సం ఘం సభ్యులు మాట్లాడుతూ కొం దరు అక్రమార్కులు చెరువు భూములను యథేచ్ఛగా కబ్జాకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. అధ్యక్షుడు నారబోయిన ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి చిన్న నాగయ్య తదితరులు ఉన్నారు.

విద్యా సామగ్రి అందజేత

బుక్స్, డ్రెస్సులు పంపిణీలో పాల్గొన్న రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి

నార్కట్‌పల్లి, జూన్ 24 : గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి కుమారుడు దినేశ్ జయంతి సందర్భంగా చెర్వుగట్టు ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, బ్యాగులు, డ్రెస్సులు, స్టేషనరీ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ తను కుమారుడి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం జయంతి, వర్ధంతి రోజు కార్యక్రమాలు చేస్తామని తెలిపారు.

కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణ, ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య, పోతుల పాటి రామలింగేశ్వ శర్మ, హెచ్ఎం రామకృష్ణ, రేగట్టె మహేందర్ రెడ్డి, కొత్త నర్సింహ, రామ కృష్ణ, స్కూల్ స్టాఫ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బండ మీద పడి యువకుడి మృతి

నల్లగొండ సిటీ, జూన్ 24 : కనగల్ మండలం ఇస్లాంనగర్ గ్రామపంచాయతీ పరిధిలో కాలు జారి బండమీద పడి వ్యక్తి మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇస్లాంనగర్‌కు చెందిన షేక్ నజీర్ (31) బండరాళ్లు కొడుతూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం రాయి కొడుతుండగా కాలు జారీ పక్కనే ఉన్న బండ రాయి మీద పడ్డాడు. పక్కనే ఉన్న వారు అంబులెన్స్‌లో దవాఖానకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు చెప్పారు. నజీర్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

రేపటి నుంచి కేవీపీఎస్ జిల్లా సమావేశాలు

చిట్యాల, జూన్ 24 : ఈ నెల 26, 27న నల్లగొండలో నిర్వహించనున్న కేవీపీఎస్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను సోమవారం చిట్యాలలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డు బాబురావు మాట్లాడుతూ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిట్ట స్వామి, యల్లేశ్, బరాల యాదగిరి, వెంకన్న, చింత సరేష్, శ్రీను

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, జూన్ 24 :విద్యుత్ మర్మతుల నిమిత్తం పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఎర్పడనున్నట్లు విద్యుత్ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అక్కచెల్మ, ఇస్లాంపుర, పాటుగడ్డ, ప్రాంతాల్లో సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

అడవిదేవులపల్లిలో..

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి, కొత్త నందికొండ సబ్‌స్టేషన్లలో మరమ్మతు పనులు జరుగుతున్నందున ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అడవిదేవులపల్లి, ముదిమాణిక్యం, ఉల్సాయిపాలెం, గోన్యాతండా, చాంప్లా, వస్త్రాంతండా, జీలకరకుంట తండా, హేముతండా, వీర్లపాలెం, కొత్త నందికొండ గ్రామాలతో పాటు కొత్తనందికొండ సబ్‌స్టేషన్ల పరిధిలోని కొత్త నందికొండ, బాలెంపల్లి, మొల్కచర్ల, చిట్యాల, బంగారికుంటతండా గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ శ్రీను సోమవారం తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

యూనివర్సిటీలకు వీసీలను నియమించాలి : ఏబీవీపీ

నార్కట్‌పల్లి జూన్ 24 : రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీలకు పూర్తి స్థాయిలో వీసీలను నియమించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మౌనేశ్వర్ చారి అన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వీసీలు లేక పాలన అస్తవ్యస్తంగా ఉందన్నారు. ప్రభు త్వం కాలయాపన చేయకుండా వెంటనే యూనివర్సిటీలకు వీసీలను నియమించాలని డిమాండ్ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
I Syed Karamathulla, S/o. Syed Hidayathulla, R/o.H.No.5-8-194/1, Rahmath Nagar street, Nalgonda Town, Nalgonda Dist. I have changed my name and Father Name as SYED KARAMATHULLAH, S/o.SYED HIDAYATHULLAH (New name).

PLOTS FOR SALE
AP రాజధాని అమరావతిలో CRDA అప్రూవ్డ్ వెంచర్స్ కలవు. ORR 1/2KM కంచికచర్లకి 8KM గజం కేవలం 8499/-, పూలింగ్ ఏరియాకి ఆనుకొని గజం 25999/-, Cell:9100178179, 9849561472.
NLG-323529

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638